క్లుప్తంగా

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



కళాశాల ఆవరణలో వ్యర్థాలను తొలగిస్తున్న విద్యార్థులు

తిరుపతి సిటీ: మనం నివశించే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చునని పద్మావతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ పేర్కొన్నారు. శనివారం కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పరిశుభ్ర కళాశాల–సుందర కళాశాల కార్యక్రమం నిర్వహించారు. ఆమె పాల్గొని, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలోని వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు కృష్ణవేణి, దివ్యవాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలకు నాక్ ఏ గ్రేడ్

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలకు నాక్ ఏ గ్రేడ్ గుర్తింపు లభించిందని కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 22వ తేదీ నుంచి రెండు రోజులపాటు జాతీయ అంచనా, అక్రిడేషన్ సిబ్బంది కళాశాలను పరిశీలించారని తెలిపారు. ప్రధానంగా కళాశాలలో పరిశోధన కేంద్రాలను, తరగతి గదులు, మౌలిక వసతులను నిశితంగా పరిశీలించారని తెలియజేశారు. ప్రిన్సిపల్, బోధన బోధనేతర సిబ్బంది కృషి ఫలితంగా ఈ విషయం సాధించామని డైరెక్టర్లు మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవింద్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నాక్ ఏ గ్రేడ్‌కు సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

నేటి నుంచి ఉచిత వినికిడి పరీక్షలు

తిరుపతి కల్చరల్: ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా కొంకావీధిలోని తిరుపతి స్పీచ్ హియరింగ్ సెంటర్‌లో ఉచిత వినికిడి పరీక్షలు, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు డాక్టర్ పి.గోపినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆది, సోమ, మంగళ మూడు రోజులపాటు ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినికిడి సమస్యలు–నివారణ, జాగ్రత్తలపై అవగాహన సదస్సుతోపాటు ఉచితంగా వినికిడి పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఉచిత వినికిడి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే డిజిటల్ ప్రోగ్రాం బ్లూటూత్ వంటి కంటికి కనిపించని జర్మన్ కంపెనీ వారి హియరింగ్ ఎయిడ్స్‌ను ప్రత్యేక తగ్గింపు ధరలతో అందుబాటులో ఉంటాయని తెలిపారు. పాత హియరింగ్ ఎయిడ్స్‌పై ఎక్స్ఛేంజ్ ఆఫర్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు ముందస్తుగా తమ పేర్లు నమోదుకు 98490 85342 నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

ఎస్‌డీహెచ్‌ఆర్ విద్యార్థులకు ఉద్యోగాలు



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

తిరుపతి సిటీ: న్యూబాలాజీ కాలనీలోని ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం గ్లోబల్ లాజిక్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 78 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించినట్లు కళాశాల చైర్మన్ డీవీఎస్ చక్రవర్తిరెడ్డి తెలిపారు. ఇప్పటికే కళాశాలలో డిగ్రీ ఆఖరి సంవత్సరం చదువుతున్న 300మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని, మిగిలి విద్యార్థులకు త్వరలో మరిన్ని అవకాశాలను కల్పిస్తామని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఎ.ఉషా, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

మలబార్ గోల్డ్ మరో 10 కొత్త షోరూమ్‌లు ప్రారంభం

తిరుపతి కల్చరల్: ప్రముఖ ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒక్కటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ అంతర్జాతీయ విస్తరణ వ్యూహాలకు అనుగుణంగా పది కొత్త షోరూమ్‌లను ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. ఈ నెల చివరి వరకు షోరూమ్‌ల సంఖ్యను 350కి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుందని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం హెడ్ రెఫీజ్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని మహారాష్ట్రలో లాతూర్, సతారా, నాగ్‌పూర్, కర్ణాటకలో కోలార్, వైట్‌ఫీల్డ్, రాజస్థాన్‌లో జైపూర్, ఢిల్లీలోని చాందినీ చౌక్, పంజాబ్, పుదుచ్చేరిలో ఈ కొత్త షోరూమ్‌లు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా మార్కెట్ టు ది వరల్డ్ అనే చొరవను ప్రవేశపెట్టడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గొప్ప పురోగతిని సాధించడం గర్వకారణమని తెలిపారు. రానున్న మూడేళ్లలో మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా తమ ఉద్యోగుల సంఖ్యను లక్షకు పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

శ్రీవారి భక్తుల సేవకు ప్రాధాన్యం

- డయల్ యువర్ ఈఓలో ఏవీ ధర్మారెడ్డి

తిరుమల: తిరుమలలో శ్రీవారి భక్తుల సేవకు ప్రాధాన్యమిస్తున్నామని టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. శనివారం తిరుమల అన్నమయ్య భవన్‌లో డయల్ యువర్ ఈఓ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులతో ఆయన ఫోన్ మాట్లాడారు. పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. భక్తుల సలహాలను స్వీకరించారు



మాట్లాడుతున్న ఈఓ ధర్మారెడ్డి

ప్ర: శ్రీవారి సేవకుల వయసు 60 ఏళ్ల నుంచి 65 ఏళ్లు చేయండి. – వెంకటేశ్వర రావు, హైదరాబాద్

ఈఓ: ప్రతి రోజు వేలాది మంది భక్తులు తిరుమల శ్రీవారి దర్శనానికి వస్తుంటారు, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సేవలందించడానికి 60 ఏళ్లలోపు వారైతే మంచిది.

ప్ర: శ్రీవారి లడ్డూ ప్రసాదాలు రెండే ఇస్తున్నారు. ప్రతి భక్తుడికి 10 ఇచ్చేలా చర్యలు తీసుకోండి. – రాజ్యలక్ష్మి, నంద్యాల

ఈఓ: శ్రీవారిని దర్శించుకున్న ప్రతి భక్తుడికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నాం. బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి తదితర పర్వదినాల్లో తప్ప, మిగిలిన సమయంలో భక్తులు కావాలసినన్ని లడ్డూలు పొందవచ్చు.

ప్ర: శ్రీవారి లడ్డూ పరిమాణం తగ్గింది. రేటు తగ్గించండి. – వెంకటేష్, హైదరాబాద్

ఈఓ: లడ్డూ బరువు, పరిమాణం తగ్గలేదు, రేటు తగ్గించడానికి అవకాశం లేదు.

ప్ర: శ్రీవారిని దగ్గరగా చూసే అవకాశం కల్పించండి. –సుధాకర్.గుంతకల్లు–రవీంద్ర, హైదరాబాద్

ఈఓ: వీఐపీ సిఫారసు లెటర్లు, శ్రీవాణి ట్రస్టు ద్వారా టికెట్లు కొనుగోలు చేసి బ్రేక్ దర్శనం పొందవచ్చు.

ప్ర: ఆన్‌లైన్ లో అంగప్రదక్షిణం టోకెన్లు, ఆర్జిత సేవలు, రూ.300 టికెట్లు శరవేగంగా అయిపోతున్నాయి. ఎన్ని సార్లు ప్రయత్నించిన పొందలేక పోతున్నాం. – తులసి, బెంగళూరు

ఈఓ: శ్రీవారిపై అంచెంచల భక్తి వల్ల టికెట్లు త్వరగా అయిపోతున్నాయి. అప్పటికీ మేము టికెట్ల బుకింగ్‌ను క్లౌడ్‌లో ఉంచుతున్నాం. మా వ్యవస్థ చాలా పారదర్శకంగా, పటిష్టంగా, అద్భుతంగా పనిచేస్తోంది.

ప్ర: సేవా, దర్శనం టికెట్లతో పాటు వసతి బుక్ చేసుకునే అవకాశం కల్పించండి. – నాగేంద్ర,గుంటూరు

ఈఓ: ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆన్‌లైన్ అడ్వాన్స్ బుకింగ్ ద్వారా దర్శనం, సేవా టికెట్లు పొందిన భక్తులకు వసతి అందుబాటులోకి తీసుకువస్తున్నాం.

ప్ర: గతంలో శ్రీవారి సేవకులకు చివరి రోజు సుపథం ద్వారా దర్శనం కల్పించేవారు. దానిని పునరుద్ధరించండి. – వెంకటేష్, వరంగల్

ఈఓ: ఇదివరకు సుపథం ఉండేది, ప్రస్తుతం రూ.300 క్యూ లోనే శ్రీవారి సేవకులకు దర్శనం కల్పిస్తున్నాం.

ప్ర: తిరుమల నాదనీరాజనం వేదికపై విద్యార్థులకు పురాణాలపై పోటీలు నిర్వహిస్తే యువతలో భక్తి భావం పెరుగుతుంది. – నిఖిలేష్, నెల్లూరు

ఈఓ: విద్యార్థులకు భగవద్గీత పోటీలు, ఎస్వీబీసీలో అన్నమయ్య, వెంగమాంబ సంకీర్తనలపై పోటీలు నిర్వహించి శ్రీవారి దర్శనం కల్పిస్తున్నాం. విద్యార్థులకు అందించేందుకు భగవద్గీతను ఐదు భాషల్లో 15 పేజీలతో కోటి పుస్తకాలను ముద్రిస్తున్నాం.

ప్ర: దాతలు దర్శనానికి ఎలా వెళ్లాలి అనే దానిపై తిరుమలలో బోర్డులు ఏర్పాటు చేయండి. – లక్ష్మి, విశాఖపట్నం

ఈఓ: అధికారులతో మాట్లాడి అవసరమైన ప్రాంతాల్లో సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తాం.

ప్ర: వయోవృద్ధులు, దివ్యాంగులకు సహాయకులుగా భార్య/భర్త కాకుండా వారి కుటుంబసభ్యులను అనుమతించండి. – సౌజన్య,హైదరాబాద్

ఈఓ: వీరికి సహాయకులుగా భార్య లేదా భర్త, శ్రీవారి సేవకులు ఉంటారు. మీ సలహాను పరిశీలిస్తాం.

ప్ర: ఆన్‌లైన్‌లో వయోవృద్ధులు దర్శనం బుక్ చేసుకోవడం బాగుంది. కానీ మూడు నెలల ముందు కాకుండా సమయాన్ని తగ్గించండి. – శ్రీకాంత్, హైదరాబాద్

ఈఓ: పరిశీలిస్తాం.

ప్ర: శ్రీవారి సేవకులకు గతంలో 3, 5 రోజుల సేవ ఉండేది. ప్రస్తుతం 7 రోజుల సేవ మాత్రమే ఉంది. తిరిగి 3, 5 రోజుల సేవ ప్రవేశపెట్టండి. – రాధ, విశాఖపట్నం

ఈఓ: శ్రీవారి సేవకులకు అవగాహన కలగడానికే రెండు రోజులు పడుతుంది. అందువల్ల శ్రీవారిసేవను 7 రోజులుగా నిర్ణయించాం.

జోరుగా టీటీడీ క్రీడా పోటీలు



విజేతలుగా నిలిచిన అధికారులు

తిరుపతి(అలిపిరి): టీటీడీ ఉద్యోగుల క్రీడా పోటీల్లో శనివారం సీనియర్ అధికారుల షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ పోటీల్లో సీఈ నాగేశ్వరరావు విజయం సాధించగా.. ప్రిన్సిపల్ సురేంద్ర రన్నరప్‌గా నిలిచారు. టీటీడీ అధికారుల షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీల్లో డీఈవో భాస్కర్‌రెడ్డి, డెప్యూటీ ఈవో శివప్రసాద్ జట్టు విజేతగా నిలవగా.. డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ప్రిన్సిపల్ సురేంద్ర జట్టు రన్నరప్‌గా నిలిచారు.

మహిళా ఉద్యోగుల టెన్నికాయిట్

45 ఏళ్లలోపు మహిళా ఉద్యోగుల టెన్నికాయిట్ సింగిల్స్ పోటీల్లో ధనశ్రీ విజేత కాగా.. సునంద రన్నర్‌గా నిలిచారు. డబుల్స్ పోటీల్లో ధనశ్రీ, శశికళ జట్టు విజేత కాగా.. పద్మజ, సునంద జట్టు రన్నరప్‌గా నిలిచింది. మహిళల సింగిల్స్ పోటీల్లో సులోచనరాణి విజేత కాగా.. నిర్మలారాణి రన్నరప్‌గా నిలిచారు. డబుల్స్ పోటీల్లో సులోచనరాణి, ఉషారాణి జట్టు విజేత కాగా.. కళావతి, నిర్మలారాణి జట్టు రన్నరప్‌గా నిలిచింది. విశ్రాంత మహిళా ఉద్యోగుల క్యారమ్స్ డబుల్స్ పోటీల్లో ప్రభావతమ్మ, సురేఖ జట్టు విజేత కాగా.. సావిత్రి, కృష్ణవేణి జట్టు రన్నరప్‌గా నిలిచారు. విశ్రాంత మహిళా ఉద్యోగుల క్యారమ్స్ సింగిల్స్ పోటీల్లో సురేఖ విజేత కాగా.. ప్రభావతమ్మ రన్నరప్‌గా నిలిచారు.

పల్స్ పోలియో అవగాహన ర్యాలీ



పల్స్ పోలియో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది

తిరుమల: తిరుమలలో శనివారం పల్స్ పోలియో అవగాహన ర్యాలీని ఎస్వీ హైస్కూల్ నుండి బాలాజీ నగర్ వరకు నిర్వహించారు. ఐదేళ్లలోపు పిల్లలకు మార్చి 3వ తేదీ ఆదివారం ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో పోలియో చుక్కలు వేస్తారు. దీనిపై అవగాహన కల్పించేందుకు అశ్విని ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ కుసుమ కుమారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డీఈవో డాక్టర్ భాస్కర్‌రెడ్డి, హెడ్ నర్సు సావిత్రమ్మ, ఇతర ఆసుపత్రి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

చంద్రప్రభపై శ్రీకపిలేశ్వరుడి విహారం



సూర్యప్రభ వాహనంపై శ్రీకామాక్షి అమ్మవారి సమేత శ్రీకపిలేశ్వరస్వామి



చంద్రప్రభ వాహనంపై ఊరేగుతూ...



వాహన సేవలో కోలాటం ప్రదర్శిస్తున్న కళాకారులు

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు రాత్రి చంద్రప్రభ వాహనంపై శ్రీకామాక్షి అమ్మవారి సమేతంగా పుర వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు స్వామివారి చంద్రప్రభ వాహన సేవ వేడుకగా సాగింది. గజరాజులు ముందు నడుస్తుండగా కళాబృందాల భజనలు, కోలాటాల నడుమ స్వామివారి చంద్రప్రభ వాహన సేవ కోలాహలంగా చేపట్టారు. అడుగడుగునా భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందించారు. ఉదయం స్వామివారి సూర్యప్రభ వాహనసేవ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలోని మండపంలో స్నపన తిరుమంజనం వేడుకగా చేపట్టారు. శ్రీసోమస్కంధమూర్తి, శ్రీకామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్ల రసాలు, చందనంతో అభిషేకం చేశారు. ఆదివారం నాడు ఉదయం భూతవాహనం, రాత్రి సింహ వాహనంపై స్వామివారు ఊరేగుతూ భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో జి.దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, అర్చకులు స్వామినాథ గురుకుల్, ఉదయ గురుకుల్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మఠం భూములు కొనుక్కోవద్దు

తిరుమల : తిరుపతిలో సామాన్యప్రజలు హథీరాంజీ మఠం భూములను కొనుక్కుని మోసపోవద్దని మఠం ఫిట్‌పర్సన్ రమేష్‌నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం స్థానిక హథీరాంజీ మఠంలో గత మహంతు గదిని దేవదాయశాఖ, రెవెన్యూవిభాగం, పోలీసు విభాగం అధికారులతో కలిసి తెరిచి పంచనామా నిర్వహించారు.

ఎస్వీయూలో వర్క్‌షాప్

తిరుపతి సిటీ: ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఇంటర్‌ప్రిటేషన్ ఆఫ్ లేటెస్ట్ రూల్స్ ఇన్ అథ్లెటిక్స్ అనే అంశంపై కాకినాడ ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.శరబోజి ప్రసంగించారు. ఈ వర్క్‌షాప్‌లో ఎస్వీయూ, సిద్ధార్థ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ నుంచి 130 మంది విద్యార్థులు, ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్ ఎం.శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు ఆధ్యాత్మిక శోభాయాత్ర

- పాదయాత్రగా కల్యాణ వెంకన్నకు పట్టు వస్త్రాలు సమర్పించనున్న ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

తిరుపతి రూరల్: శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం గరుడసేవ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఏటా తుమ్మలగుంటలోని శ్రీకల్యాణ వెంకన్న ఆలయం నుంచి పట్టు వస్త్రాలను తీసుకొని ఆధ్యాత్మిక శోభాయాత్రగా ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. అందులో భాగంగా సోమవారం ఉదయం 6 గంటలకు తుమ్మలగుంటలోని శ్రీకల్యాణ వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పట్టువస్త్రాలతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్యాత్మిక పాదయాత్ర కొనసాగించనున్నారు. ఏడు గంటలకు పేరూరు, 9 గంటలకు తాటితోపు, 9.45 గంటలకు చెర్లోపల్లి, 9.15 నిమిషాలకు చెర్లోపల్లి 10.45 గంటలకు పుదిపట్ల, 11 గంటలకు పెరుమాళ్లపల్లి, 11.45 గంటలకు సీమల్లవరం మీదుగా 12 గంటలకు శ్రీనివాస మంగాపురం సమీపంలోని కల్యాణ మండపానికి శోభాయాత్ర చేరుకోనుంది. భోజనం అనంతరం శ్రీనివాస మంగాపురంలోని కల్యాణ వెంకన్న ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు అనంతరం పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించనున్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు వేలాదిగా ఎమ్మెల్యే చెవిరెడ్డితోపాటు పాదయాత్రలో భాగస్వాములు కానున్నారు.

ఐటీ హబ్‌గా తిరుపతి

- దేశానికి రోల్ మోడల్‌గా ఏపీ
- త్వరలో తిరుపతి జిల్లాలో 16 స్టార్టప్ కంపెనీలు
- జిల్లాలో ఉపాధే లక్ష్యంగా వచ్చే ఏడాది సత్వా ఇన్ఫోటెక్
- కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగు కోసమే ఇంటర్న్‌షిప్
- గత ఐదేళ్లలో 45 ఐటీ కంపెనీలు, లక్షమందికి ఉద్యోగాలు
- ఎస్వీయూ వీసీ, ప్రముఖ ఐటీ కంపెనీల ప్రతినిధులు



అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న వీసీ శ్రీకాంత్‌రెడ్డి

తిరుపతి సిటీ: రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో నూతన సంస్కరణల తీసుకురావడంతో ఏపీ దేశానికి రోల్ మోడల్‌గా నిలవబోతోందని ఎస్వీయూ వీసీ వీ.శ్రీకాంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఎస్వీయూలోని శ్రీనివాస ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ(ఏపీఐటీఏ) సీఈఓ డీవీ రామకోటిరెడ్డి ఆధ్వర్యంలో 'వాయిస్ ఆఫ్ ఏపీ ఆన్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీ' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉపాధి, ఉద్యోగ కల్పనే ధ్యేయంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. కమ్యూనికేషన్ స్కిల్ మెరుగుకోసం ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రతి కళాశాలలో ఏర్పాటు చేసి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేవిధంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్టు వెల్లడించారు. అనంతరం సత్వా ఇన్ఫోటెక్ ప్రతినిధి గిరీష్ కుమార్ కుప్పిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కోసం వచ్చే ఏడాదిలో సత్వా ఇన్ఫోటెక్ కంపెనీ తిరుపతిలో నెలకొల్పనున్నట్లు తెలిపారు. దీంతో సుమారు వెయ్యిమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఏపీఐటీఏ సీఈఓ రామకోటిరెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో త్వరలో 16 స్టార్టప్ కంపెనీలు వస్తున్నాయని, అందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సదస్సులో జేపీ మోర్గాన్ చేస్ అండ్ కో ప్రతినిధి లక్ష్మీకుమార్‌రెడ్డి, స్టాండర్డ్ చార్టర్ ప్రతినిధి వీ.శివన్న, టీమ్ లీజ్ ప్రతినిధి ఎం.ప్రదీప్, సదర్‌ల్యాండ్ గ్లోబల్ సంస్థ ప్రతినిధి మెర్లిన్ స్టైల్, ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ పాల్గొని విద్యార్థులకు ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలలో అవకాశాలపై అవగాహన కల్పించారు.

ఇంటర్న్‌షిప్‌తో కమ్యూనికేషన్ స్కిల్స్



మేము ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్నాం. సీఎం జగనన్న టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో పాటు ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్ చేసుకునేందుకు ప్రతి కళాశాలలో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను అందిస్తున్నారు. దీంతో ఆంగ్లంలో పట్టు సాధించేందుకు వీలుకలుగుతోంది. జగనన్నకు ధన్యవాదాలు

– సుస్మిత, శైలూష, బీటెక్, ఎస్వీయూ, తిరుపతి

పారిశ్రామిక రంగానికి పెద్దపీట



రాష్ట్రంలో సీఎం జగనన్న పారిశ్రామిక రంగానికి పెద్ద పీట వేస్తున్నారు. ఇందులో భాగంగానే వైజాగ్‌లో పెద్ద ఎత్తున పారిశ్రామిక వేత్తలతో సమ్మిట్ నిర్వహించి లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి తీసుకువచ్చారు. కంపెనీలు ప్రారంభమైతే యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. ప్రస్తుతం వర్సిటీలో విద్యతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులలో శిక్షణ తీసుకుంటున్నాం.

– దివ్య, అశ్విత, బీటెక్ విద్యార్థినులు, ఎస్వీయూ, తిరుపతి

నిరుద్యోగులుఉండకూడదనేది లక్ష్యం



ఉన్నత విద్య అభ్యసించిన యువత ఏడాది పాటు కూడా నిరుద్యోగులుగా ఉండకూడదనే లక్ష్యంతో జగనన్న విద్యారంగం రూపురేఖలు మార్చారు. మేము ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాం. ఇప్పటికే ప్రభుత్వ ఇస్తున్న ఇంటర్న్ షిప్‌ను పూర్తి చేసుకున్నాం. వచ్చే క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఉద్యోగాలు సాధిస్తామనే నమ్మకం ఉంది.

–చరణ్, భార్గవ్, బీటెక్, ఎస్వీయూ, తిరుపతి

ఉద్యోగాలు సాధించాం



మేము తిరుపతి ఎస్‌డీహెచ్‌ఆర్ కళాశాలలో బీసీఏ కోర్సు ఫైనల్ ఇయర్ చదువుతున్నాం. గత మాసంలో టెక్‌మహేంద్ర, ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీలు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఉద్యోగాలు సాధించాం. ఉపాధి, ఉద్యోగాలను మెరుగు పరిచేందుకు సీఎం తీసుకొచ్చిన నూతన సంస్కరణలు ఎంతగా తోడ్పడ్డాయి.

–తేజస్విని, లక్ష్మీమంజుశ్రీ, బీసీఏ, ఎస్‌డీహెచ్‌ఆర్ కళాశాల, తిరుపతి

క్లుప్తంగా

రేపు ఆధ్యాత్మిక శోభాయాత్ర

- పాదయాత్రగా వెళ్లి కల్యాణ వెంకన్నకు పట్టు వస్త్రాలు సమర్పించనున్న ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

తిరుపతి రూరల్: శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం గరుడసేవ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఏటా తుమ్మలగుంటలోని శ్రీకల్యాణ వెంకన్న ఆలయం నుంచి పట్టు వస్త్రాలను తీసుకొని ఆధ్యాత్మిక శోభాయాత్రగా ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. అందులో భాగంగా సోమవారం ఉదయం 6 గంటలకు తుమ్మలగుంటలోని శ్రీకల్యాణ వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పట్టువస్త్రాలతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్యాత్మిక పాదయాత్ర కొనసాగించనున్నారు. ఏడు గంటలకు పేరూరు, 9 గంటలకు తాటితోపు, 9.45 గంటలకు చెర్లోపల్లి, 9.15 నిమిషాలకు చెర్లోపల్లి 10.45 గంటలకు పుదిపట్ల, 11 గంటలకు పెరుమాళ్లపల్లి, 11.45 గంటలకు సీమల్లవరం మీదుగా 12 గంటలకు శ్రీనివాస మంగాపురం సమీపంలోని కల్యాణ మండపానికి శోభాయాత్ర చేరుకోనుంది. భోజనం అనంతరం శ్రీనివాస మంగాపురంలోని కల్యాణ వెంకన్న ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు అనంతరం పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని ప్రజలు వేలాదిగా ఎమ్మెల్యే చెవిరెడ్డితోపాటు పాదయాత్రలో భాగస్వాములు కానున్నారు.

అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి గోపాలకృష్ణారావు, కుటుంబ సభ్యులు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని హైకోర్టు న్యాయమూర్తి గోపాలకృష్ణారావు శనివారం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ డిప్యూటీ ఈఓ గోవింద రాజన్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొని మూలమూర్తిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవీఎస్ఓ సతీష్ కుమార్, ఏఈవో రమేష్, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్ శేషగిరి, వీఐ ప్రతాప్ పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ బదిలీ



డాక్టర్ హరిప్రసాద్

చంద్రగిరి: ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్ నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. 2022 సెప్టెంబర్ నుండి ఇక్కడ పనిచేస్తున్న ఆయన ఏడాదిన్నర కాలంపాటు ఆర్థోపెడిక్ సర్జన్‌గా రోగులకు విశిష్ట సేవలను అందించారు. ముఖ్యంగా పేదలకు ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేయడంలో ఆయన సమర్థవంతంగా పనిచేశారు. నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కళాశాలకు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బదిలీ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో డాక్టర్ కవిత ఇన్‌చార్జ్‌గా వ్యవహరించనున్నారు. త్వరలోనే రెగ్యులర్ సూపరింటెండెంట్ ఇక్కడకు రానున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్ అందించిన సేవలకు ఆసుపత్రి సిబ్బంది ఆయన్ను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

నేటి నుంచి ఉచిత వినికిడి పరీక్షలు

తిరుపతి కల్చరల్: ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా కొంకావీధిలోని తిరుపతి స్పీచ్ హియరింగ్ సెంటర్‌లో ఉచిత వినికిడి పరీక్షలు, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు డాక్టర్ పి.గోపినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆది, సోమ, మంగళ మూడు రోజుల పాటు ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినికిడి సమస్యలు-నివారణ, జాగ్రత్తలపై అవగాహన సదస్సుతో పాటు ఉచితంగా వినికిడి పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరు అందరికీ ఉచిత వినికిడి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే డిజిటల్ ప్రోగ్రాం బ్లూటూత్ వంటి కంటికి కనిపించని జర్మన్ కంపెనీ వారి హియరింగ్ ఎయిడ్స్‌ను ప్రత్యేక తగ్గింపు ధరలతో అందుబాటులో ఉంటాయని తెలిపారు. పాత హియరింగ్ ఎయిడ్స్‌పై ఎక్స్చేంజ్ ఆఫర్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు ముందస్తుగా తమ పేర్లు నమోదుకు 98490 85342 నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

జోరుగా టీటీడీ క్రీడా పోటీలు

తిరుపతి(అలిపిరి): టీటీడీ ఉద్యోగుల క్రీడా పోటీల్లో శనివారం సీనియర్ అధికారుల షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ పోటీల్లో సీతఈ నాగేశ్వర రావు విజయం సాధించగా.. ప్రిన్సిపల్ సురేంద్ర రన్నరప్‌గా నిలిచారు. టీటీడీ అధికారుల షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీల్లో డీఈవో భాస్కర్ రెడ్డి, డెప్యూటీ ఈవో శివప్రసాద్ జట్టు విజేతగా నిలవగా.. డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ప్రిన్సిపల్ సురేంద్ర జట్టు రన్నరప్‌గా నిలిచారు.

మేలు చేస్తేనే ఓటు వేయండి..

- అని చెప్పగలిగే ఏకైక నాయకుడు జగనన్న
- పాదయాత్రలో అడుగడుగునా జనం నీరాజనాలు
- అబద్ధపు వాగ్దానాలను నమ్మకండి
- మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని మనవి
- చెవిరెడ్డి లక్ష్మి



మండల నాయకులతో గడప గడపకు పాదయాత్ర నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

పాకాల: రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందంటేనే నాకు ఓటు వేయండి అని ధైర్యంగా చెప్పగిలిగే ఏకైక నాయకుడు సీఎం జగనన్నే అని చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. శనివారం మండలంలోని వల్లివేడు పంచాయతీలోని చంద్రగిరివారిపల్లి, ఎస్టీ కాలనీ, తెల్లగుండ్లపల్లి, వల్లివేడు, తురకపల్లి, దళితవాడల్లో గడపగడపకు మహా పాదయాత్ర నిర్వహించారు. స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల్లోని మహిళలు మంగళ హారతులు పట్టి, గజమాలలు వేసి తమ అభిమాన నాయకుడు చంద్రగిరి ఎమ్మెల్యే సతీమణి తమ గ్రామానికి వచ్చారని సంతోషం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. గే గుమ్మడి కాయలతో దిష్టి తీసి శాలువాలు కప్పి సత్కరించారు. ముందుగా స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి తిరిగి జరిగిన అభివృద్ధిని, అందిన సంక్షేమాన్ని వివరించారు. సీఎం జగనన్న ప్రభుత్వ హయాంలో ప్రజలకు ప్రత్యేక్షంగానూ, పరోక్షంగానూ లబ్ది చేకూరిందని చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. ఎన్నికల సమయం వచ్చిందని, తప్పుడు వాగ్దానాలు చేసే గుంపులు వస్తాయని నిజానిజాలు తెలుసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే సేవలు అభినందనీయం

రాష్ట్ర ప్రభుత్వం అందించిన సేవలతో పాటు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన సేవల అభినందనీయమని చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. నియోజవర్గంలోని ప్రతీ మండలంలో కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ఎమ్మెల్యే అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితుల్లో మందులు, మాత్రలు, కూరగాయలు, పండ్లు ఇలా అనేక సేవా కార్యక్రమాలు తన సొంత నిధులతో చేశారని పేర్కొన్నారు. నియోజవర్గంలో జరిగే పెళ్లిళ్లకు పెళ్లి కానుక, ముస్లింలకు రంజాన్ తోఫా, సంక్రాంతి కానుకలు, క్రైస్తవులకు ప్రత్యేకమైన కానుకలు అందజేసేవారని గుర్తు చేశారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ప్రజా సేవకే తమ బిడ్డ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి జీవితం అంకితం చేస్తాడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధి మన రాష్ట్రంలో జరిగిందని, ఇంకా ఎక్కడైనా పనులు జరగాల్సి ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని తెలిపారు. నియోజక వర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించి, అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మునీశ్వర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ లింగయ్య, రఘుపతి, హరికృష్ణారెడ్డి, ఖాజామస్తాన్, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్ నాయుడు, హరిప్రసాద్‌రెడ్డి, సర్పంచులు ప్రత్యూష్ రెడ్డి, కళావతి, యువరాజు, ఎంపీటీసీ సురేష్, రహీం, వినాయక, లక్ష్మీసుధ, హసీన, రవీంద్రనాథ్‌రెడ్డి, మురళీధర్, విజయశేఖర్, రమేష్, లోకనాథ రెడ్డి, పృథ్వి, వెంకటస్వామి, నాగయ్య, సుబ్రమణ్యం, మహ్మద్, అల్లాబాషా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి



వృద్ధురాలికి అభివాదం చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

గడప గడపలో సంక్షేమ తోరణాలు



గంగుడుపల్లిలో జగనన్న సంక్షేమ జాబితాను లబ్ధిదారులకు అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

- జగనన్న పాలనలో ప్రతి ఇంటికి లబ్ధి
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరిస్తామని వెల్లడి
- చెవిరెడ్డి కుటుంబానికి మద్దతు పలికిన గంగుడుపల్లి గ్రామస్తులు

చంద్రగిరి: జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ తోరణాలు కనిపిస్తున్నాయి.. గత ఐదేళ్లలో ఏ ప్రభుత్వం అందించని పథకాల ద్వారా సీఎం జగనన్న తమ కుటుంబాలను ఆదుకున్నారు.. ప్రతి ఇంటికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారని ఆ కుటుంబానికి తమ మద్దతు అంటూ గంగుడుపల్లి ప్రజలు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి హామీ ఇచ్చారు. శనివారం మండల పరిధిలోని గంగుడుపల్లి పంచాయతీ కేంద్రంతోపాటు దళితవాడ, ఎర్రగుంట, శ్రీహరినగర్, మండపంపల్లి గ్రామాలలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డిలతో కలసి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కరోనా సమయంలో చెవిరెడ్డి కుటుంబ సభ్యులు ఎంతగానో ఆదుకున్నారని, జగనన్న సంక్షేమ పథకాలతో లక్షాధికారులయ్యామని.. మా మద్దతు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికే అంటూ గంగుడుపల్లి మహిళలు స్పష్టం చేశారు. గ్రామంలోకి వచ్చిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలికిన గ్రామస్తులు పూలవర్షం కురిపించారు.

రూ.7 కోట్లతో గంగుడుపల్లిలో అభివృద్ధి

గంగుడుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రూ.7 కోట్లతో గత నాలుగున్నర సంవత్సరాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి వెల్లడించారు. సీసీ రోడ్లు, సచివాలయ భవనం, రైతు భరోసా భవనం, హెల్త్ క్లినిక్ భవనాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని, చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. సర్పంచ్ ధర్మారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, పార్టీ కన్వీనర్ మస్తాన్, డివిజన్ అధ్యక్షులు పసల నాగరాజు, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పంచాయతీ కన్వీనర్ అచ్యుతరెడ్డి, నాయకులు క్రాంతికుమార్‌రెడ్డి, విజయకుమార్ రెడ్డి, రూపసుందర్ రెడ్డి, కె.ఆర్. గంగిరెడ్డి, బండి కృష్ణారెడ్డి, కేపీ ప్రసాద్ రెడ్డి, వరమున్ని, పర్వత రెడ్డి పాల్గొన్నారు.

రేపు చంద్రగిరిలో ప్రత్యేక విద్యుత్ అదాలత్

చంద్రగిరి: స్థానిక చంద్రగిరి సబ్ డివిజన్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ వాసురెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్‌పర్సన్, రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఆర్థిక సభ్యుడు రామమోహన్‌రావు, సాంకేతిక సభ్యుడు అంజనీ కుమార్, ఈశ్వరమ్మ హాజరు కానున్నారన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ శాఖలో ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా వచ్చి రాతపూర్వంగా ఫిర్యాదు చేయవచ్చునని, అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ ప్రత్యేక విద్యుత్ అదాలత్ ఉపయోగపడుతుందన్నారు.

ఎమ్మెల్యే వివాహ కానుక పంపిణీ



చంద్రగిరి దిగువవీధిలో ఎమ్మెల్యే వివాహ కానుకను అందజేస్తున్న నాయకులు



ఏ.రంగంపేటలో వివాహ కానుకను అందిస్తున్న నేతలు

చంద్రగిరి: ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందజేసిన ఎమ్మెల్యే వివాహ కానుకను శనివారం ఆ పార్టీ నాయకులు వధూవరులకు అందజేశారు. చంద్రగిరి పాతపేట దిగువవీధికి చెందిన జాహ్నవి, ఉదయ్‌తేజ్, ఏ.రంగంపేట పంచాయతీకి చెందిన హర్షిత, వెంకటేష్, అదే గ్రామానికి చెందిన మునిప్రకాష్, పూజలకు వివాహాలు నిశ్చయమయ్యాయి. వైఎస్ఆర్ సీపీ డివిజన్ అధ్యక్షుడు బోస్ చంద్రారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలసి నూతన వధూవరులకు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పంపించిన కానుకలను అందజేశారు. బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, భాసికాలు, మహూర్తపు పట్టు వస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అమ్మవారి పసుపు-కుంకుమ ఈ కానుకలో ఉన్నాయి. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీటీసీ సుజాత, ముదికుప్పం రామ్మూర్తి, మోనీష్ రెడ్డి, దేవా, ఒంటి బలరామిరెడ్డి, బాలాజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధికి పెద్ద పీట



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

భాకరాపేట: జగనన్న ప్రభుత్వం సంక్షేమాభివృద్ధికి పెద్దపీట వేసిందని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి అన్నారు. శనివారం చట్టివారిపాళెం పంచాయతీలో పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు తమ గ్రామంలో జరిగాయని సంతోషం వ్యక్తం చేస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిచిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. పంచాయతీల్లో అభివృద్ధిని తుడా నిధులతో పరుగులు పెట్టించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన మాటను 100 శాతం అమలు చేయడంలో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం వెనకడుగు వేయలేదని అన్నారు. సంక్షేమాభివృద్ధిని అందించడం ద్వారా ప్రతి కుటుంబం ఆర్థిక వృద్ధి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు స్వరూప, కొండారెడ్డి, సర్పంచ్ ధనలక్ష్మీ, ఎంపీటీసీ సరస్వతి, ఉమామహేశ్వర్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, మనోహర్, శంకర్ రెడ్డి, రఘునాథరెడ్డి, లోకనాథరెడ్డి, సిద్ధరామయ్య, మనోహర్‌రెడ్డి, మునికృష్ణ, రఘునాథ్ పాల్గొన్నారు.

ఎస్‌డీహెచ్‌ఆర్ విద్యార్థులకు ఉద్యోగాలు

తిరుపతి సిటీ: న్యూబాలాజీ కాలనీలోని ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం గ్లోబల్ లాజిక్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 78 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించినట్లు కళాశాల చైర్మన్ డీవీఎస్ చక్రవర్తిరెడ్డి తెలిపారు. ఇప్పటికే కళాశాలలో డిగ్రీ ఆఖరి సంవత్సరం చదువుతున్న 300మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని, మిగిలి విద్యార్థులకు త్వరలో మరిన్ని అవకాశాలను కల్పిస్తామని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఎ.ఉషా అభినందించారు.

సచివాలయం ఓ వరం

గ్రామ వార్డు సచివాలయాల వ్యవస్థ ఓ వరం.... ఆ వ్యవస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన మానస పుత్రికగా తీసుకొచ్చారు. ఇప్పుడు ఆ వ్యవస్థ మారుమూల పల్లెల్లోకి వెళ్లింది. సచివాలయ ఉద్యోగులుగా ప్రభుత్వ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా సంతృప్తి, సంతోషాన్ని ఇస్తుందని సచివాలయ ఉద్యోగులు చెబుతున్నారు.

- సేవల్లోనూ సంతృప్తి
- విధి కాదు బాధ్యత అంటున్న సచివాలయ ఉద్యోగులు



సచివాలయం

భాకరాపేట: దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను తెచ్చింది. అవినీతికి కానీ, వివక్షతకు కానీ తావు లేకుండా పరిపాలన అన్నది ప్రజలకు చేరువ చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. గ్రామ వార్డు సచివాలయాల్లో దాదాపు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500 సేవలు అందుబాటులో ఉన్నాయి. పింఛన్ కావాలన్నా... రేషన్ కార్డు కవాలన్నా... ఇంటి పట్టాలు కావాలన్నా... తాగు నీటి సరఫరా సమస్య ఉన్నా... సివిల్ పనులకు సంబంధించిన పనులు ఉన్నా... వైద్యం కానీ... ఆరోగ్యం కానీ... రెవెన్యూ కానీ... భూముల సర్వే కాని, శిశు సంక్షేమం కానీ... డెయిరీ కానీ... ఇలాంటి సేవలెన్నో గ్రామ సచివాలయాల్లో అర్జీ పెట్టుకున్న 72 గంటల్లోనే పరిష్కారమవుతున్నాయి.

ప్రజల్లో ఉండడం సంతోషం



సచివాలయ కార్యదర్శిగా నాకు చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే పీజీ చదువుకున్నా... ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న సమయంలో సచివాలయ కార్యదర్శిగా ఉద్యోగం వచ్చింది. ఈ ఉద్యోగం ద్వారా నిరంతరం ప్రజల్లోనే ఉండే అవకాశం వచ్చింది. ప్రభుత్వం ఇచ్చే పథకాలను అర్హత కలిగిన వారిని గుర్తించి వారికి ఇప్పించడం ద్వారా చాలా సంతోషంగా ఉంది. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు , ఇతర సేవలను తక్షణం అందివ్వడంపై ప్రజలు ఆనందంగా ఉన్నారు.

– నాగమణి, సచివాలయ కార్యదర్శి, జంగావాండ్లపల్లె

రైతులకు సేవ చేసే భాగ్యం వచ్చింది



సచివాలయ వ్యవస్థ ద్వారా రైతులకు సేవ చేసుకునే భాగ్యం దొరికింది. నేను సామాన్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన రైతు బిడ్డని. రైతు భరోసా కేంద్రం ద్వారా ప్రతి రైతు కుటుంబంతో కలుసుకోవడంతోపాటు 503 మంది రైతులకు రైతు భరోసా, ఎరువులు అందించడం, చీడ పీడలు ఉంటే పంట పొలాలను సందర్శించి రైతులకు సూచనలు ఇవ్వడం. రైతులకు అందుబాటులో ఉండడంతో ద్వారా చిన్న సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించడంతో రైతులు సంతోషంగా పంటలు వేసుకుంటున్నారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని లబ్ధిదారునికే నేరుగా అందించే అవకాశం రావడం ఎంత భాగ్యం. రైతు పొలంలోకి వెళ్లి రైతుకు వచ్చే పథకాలను అందించడం విధిగా కాకుండా బాధ్యతగా ఫీల్ అవుతున్నా.

– ఆంజనేయులు, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఆర్‌బీకే, జంగావాండ్లపల్లె

ప్రతి ఒక్కరితో సత్సంబంధాలు



నాకు సోషియల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఉద్యోగం ఈ ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఉద్యోగంతో ఏం చేయాలబ్బా అనిపించింది. నాకు ఉద్యోగం ఇచ్చినప్పటి నుండి పంచాయతీ పరిధిలో ప్రతి కుటుంబాన్ని, ప్రతి వ్యక్తిని కలుసుకునే అవకాశం వచ్చింది. అర్హతే ప్రామాణికంగా పథకాలను 366 మందికి పింఛన్లు, 122 మందికి అమ్మ ఒడి, 108 మందికి వైఎస్ఆర్ చేయూత, 27 మందికి జగనన్న విద్యా దీవెన నా పరిధిలో ఉన్నవారికి అందిస్తున్నాం. లబ్ధిదారులు సంతోష పడుతుంటే నిజంగా నాకు చెప్పలేనంత ఆనందం. ఈ సేవలు ద్వారా ప్రతి ఒక్కరితో సత్సంబంధాలు ఏర్పడ్డాయి.

– రాజేష్, వెల్ఫేర్ అసిస్టెంట్, జంగావాండ్లపల్లె

సేవల్లో సంతృప్తి



ఆరోగ్య సేవలను అందించేందుకు ఏఎన్ఎంగా వచ్చాను. సేవలను అందించాలంటే అందుకు తగిన సౌకర్యాలు ఉండాలి. ఆ సౌకర్యాలు అందించడం ద్వారా సచివాలయం పరిధిలో ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు 32 మంది, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా 401 మందికి, హైపర్ టెన్షన్ 110, డయాబెటిస్ 87 మంది, క్యాన్సర్ 2, దీర్ఘకాలిక వ్యాధులు 31 మందికి సేవలు అందిస్తున్నాం. వాస్తవంగా చెప్పాలంటే ఇంత మంది సేవలకు అవసరమైన మందులు, మాత్రలు అందించినప్పుడు వారు నన్ను పలకరించే తీరు చాలా సంతృప్తిని ఇచ్చింది.

– జయంతి, ఏఎన్ఎం, జంగావాండ్లపల్లె